



బోయినపల్లి: అనంతపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు, కోనరావుపేట : గోవిందరావుపేట తండాలో ప్రచారం చేస్తున్న నేతలు

# మూడోసారి కూడా కేసీఆరే సీఎం

- కాంగ్రెస్, బీజేపీ పోటీ కానే కాదు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు
- సుంకెకు మద్దతుగా ప్రచారం





వేములవాడ రూరల్: చెక్కపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఆరెపల్లిలో ముఖ్యనాయకులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు మధుసూదన్‌రావు

బోయినపల్లి, అక్టోబర్ 31: కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం బోయినపల్లి మండలం అనంతపల్లి, గుండన్నపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం, రాష్ట్రంలో మళ్లీ సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలకు పట్టం కట్టడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని మోస పూరిత మాటలు చెప్పినా ప్రజలు తిప్పి కొట్టేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, రైతు బంధు సమితి కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, కోరెం సింగిల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, సర్పంచులు వంగపల్లి సత్యనారాయణరెడ్డి, చిందం రమేశ్, కన్నం మధు, ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు కంకణాల పురుషోత్తమ్‌రెడ్డి, కొప్పుల స్వామి, యూవీ లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శోభన్, సత్యం, సుజన్‌రెడ్డి, ఆనంద్, లక్ష్మీరాజం, శంకర్, శ్రీనివాసరెడ్డి, ముద్దం రవి, మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జోరందుకున్న ఇంటింటా ప్రచారం

వేములవాడ రూరల్, అక్టోబర్ 31 : వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి, ఫాజుల్‌నగర్, వట్టెంల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరందుకుంది. మంగళవారం చెక్కపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో ఎంపీపీ బండ మల్లేశం, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, స్థానిక సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్మ బాల్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆరెపల్లి, బాల్‌నగర్, శాంతినగర్‌లో చల్మెడ సోదరుడు మధుసూదన్ రావు ముఖ్య నాయకులను కలుస్తూ చల్మెడను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇటిక్యాల రాజు, గీస ఎల్లయ్య, సురేశ్, రాంరెడ్డి, నర్సయ్య, తిరుపతిరావు, శ్రీనివాస్, ఎల్లయ్య పాల్గొన్నారు.

### అంజన్న ఆలయంలో పూజలు

వేములవాడ మండలం అగ్రహారం శ్రీ జోడి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ డైరెక్టర్లు బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ డైరెక్టర్లు మాట్లాడుతూ మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును అధిక మెజార్టీతో గెలిపించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరె సత్యనారాయణ, జలజ, అభి, సత్యనారయణ, భూమేశ్ తదితరులు ఉన్నారు.

### చల్మెడకు మద్దతుగా ప్రచారం

కోనరావుపేట, అక్టోబర్ 31: మండలంలోని గోవిందరావుపేట తండాలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా స్థానిక నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ నాయకుడు గుగులోతు జగన్‌నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

**బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు**

**లింగంపేట, దేశాయిపేటలో ఎన్నికల ప్రచారం**



లింగంపేటలో చల్మెడపై పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న మహిళలు

మేడిపల్లి, అక్టోబర్ 31: తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి చేస్తానని వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొన్నారు. భీమారం మండలం లింగంపేట, దేశాయిపేటలో ప్రచారం చేయగా, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఇక్కడ జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచ్ నాంచారి స్వప్న, రాజేందర్, ఎంపీటీసీ పల్లి అర్జున్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు అంగడి ఆనంద్‌కుమార్, దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, కంచి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన 50 మంది యువకులు

కథలాపూర్, అక్టోబర్ 31: చింతకుంట, బొమ్మెన గ్రామాలకు చెందిన సుమారు 50 మంది యువకులు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి చల్మెడ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఎంజీ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, నాయకులు గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, మండల ఇన్‌చార్జి భైరం పద్మయ్య, వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, ఏజీబీ మహేందర్, బద్దం మహేందర్‌రెడ్డి, పిడులు తిరుపతిరెడ్డి, చెక్కపల్లి రాజ్‌కుమార్, చెల్లపల్లి అంజయ్య, దొప్పల జలేంధర్, చీటి విద్యాసాగర్‌రావు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, సోమ దేవేందర్‌రెడ్డి, వేముల గంగరాజం, నల్ల గంగాధర్, మైస శ్రీధర్, జవిడి ప్రతాప్‌రెడ్డి, సబ్బని గంగు, రజిత, విజయక్క, దొప్పల హైమావతి, నిర్మల, ఓంకార్, తిరుజానీ తదితరులు పాల్గొన్నారు.

### 'చల్మెడ' పరామర్శ

మేడిపల్లి, అక్టోబర్ 31: భీమారం మండలం గోవిందారానికి చెందిన అడ్వకేట్, బీఆర్ఎస్ నాయకుడు తన్నీరు శ్రీనివాస్‌రావు తండ్రి కిషన్‌రావు రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు శ్రీనివాస్ రావును పరామర్శించారు. ఆయన వెంట వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచ్ చిట్యాల సురేశ్, పార్టీ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు అంగడి ఆనంద్‌కుమార్, అంకం విజయసాగర్, పోతు గణేశ్, దిలీప్‌రావు ఉన్నారు.

### 'మా మద్దతు బీఆర్ఎస్‌కే'

కథలాపూర్, అక్టోబర్ 31: మండలకేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు మంగళవారం చల్మెడకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి అండగా ఉంటామని, కారు గుర్తుకే ఓట్లు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, మామిడిపెల్లి రవి, గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రమేశ్, కిరణ్, కల్లెడ సురేశ్, నిఖిల్, వంగ రవీందర్, మండల నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

కథలాపూర్, అక్టోబర్ 31: చింతకుంట గ్రామంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మండలస్థాయి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటా ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను గెలిపించాలని కోరారు. గ్రామంలో సుమారు 500 మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీ తీశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు చీటి విద్యాసాగర్‌రావు, ఏజీబీ మహేందర్, కిషన్‌రెడ్డి, కేసరి సాయన్న, చిప్ప శ్రీనివాస్, వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

వేములవాడ, అక్టోబర్ 31: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కడారి రాములు మహాలక్ష్మి వీధిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల పోశెట్టి, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, మల్లేశం, శ్రీనివాస్, లక్ష్మణ్, మహేశ్, అనిల్ ఉన్నారు.

### టీడీపీకి నాయకుల రాజీనామా

వేములవాడ, అక్టోబర్ 31: కొంతకాలంగా టీడీపీలో పని చేస్తున్న నాయకులు ఆ పార్టీ వైఖరిని నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇన్‌చార్జి పులి రాంబాబు గౌడ్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు రాజీనామా లేఖను పంపుతున్నామని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండీ వలీఅహ్మద్, పార్లమెంట్ కార్యదర్శి గిన్ని రవీందర్, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు నందిపేట రమణ యాదవ్, మండలాల అధ్యక్షులు చింతలకోటి రామస్వామి, ముష్కం అంజయ్య గౌడ్‌తోపాటు 100 మంది రాజీనామా చేసినట్లు వెల్లడించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి



కథలాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి

కథలాపూర్, అక్టోబర్ 31: పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కథలాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ ఖండించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తెలంగాణలో హత్య రాజకీయాలను కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్నదన్నారు. తెలంగాణ జరిగిన అభివృద్ధిని చూసి కేంద్ర ప్రభుత్వ సంస్థలు మెచ్చుకున్నాయన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో కల్లోలం సృష్టించి హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నదని, ఇది సరైన పద్ధతికాదన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఏజీబీ మహేందర్, మైస శ్రీధర్, వంగరి చంద్రశేఖర్, కడారి వెంకటస్వామి, నల్లూరి పవన్, బంటు గంగరాజం, పుర్కూటపు సంతోష్‌రెడ్డి, పల్లపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### రాజన్న ఆలయానికి ట్రాక్టర్ విరాళం

వేములవాడ టౌన్, అక్టోబర్ 31 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి దేవాలయానికి కరీంనగర్‌కు చెందిన వెంకటసాయి ఎంటర్‌ప్రైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,జాన్ డీర్ ట్రాక్టర్ డీలర్‌షిప్ వారు రూ.8 లక్షల విలువైన ట్రాక్టర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సంస్థవారు 50వేల ట్రాక్టర్లు అమ్ముడుపోయిన సందర్భంగా జేడీ 5105 (40 హెచ్‌పీ)మోడల్ ట్రాక్టర్‌తో పాటు ట్రాలీని ఎండీ సత్యశేఖర్ రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్‌కు ట్రాక్టర్ కీ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీనివాస్, నవీన్, ఏఈ శేఖర్, ఆలయ అర్చకులు నమిలకొండ రాజేశ్వరశర్మ, దుమాల నాగరాజు, కంపెనీ డైరెక్టర్ రమాకాంత్, జోనల్ మేనేజర్ నవీన్ సెంగర్,జీఎం కైలాస్, సంస్థ ప్రతినిధులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.